మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు
# అప్రమత్తంగా ఉండాలి

- పెండింగ్ ఎల్ఆర్ఎస్, ధరణి ధరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి
- వీసీ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- పాల్గొన్న ఉమ్మడి జిల్లా కలెక్టర్లు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,గద్వాల ఆగస్టు 20 ప్రభాతవార్త:**రానున్న 5 రోజుల్లో జిల్లాలో అక్కడకక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టంజరగకుండా ముందస్తుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్రంలో భారీ వర్షాలు, ఎల్ఆర్ఎస్, ధరణిలో మార్పులు నూతన డ్రాఫ్ట్ ధరణి చట్టంపై ప్రజాభిప్రాయ సేకరణపై జిల్లా కలెక్టర్లతో, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్.శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు కే.సీతారామారావు, దేవసహయం ఆయా శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణానష్టం, ఆస్తి నష్టం వంటివి వాటిల్లకుండా చూడాలని, సాధారణ జన జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వర్షాల వల్ల ఎక్కడైన విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్లు, నీట మునగడం, విద్యుత్ తీగలు తెగిపోవడం, కరెంట్ స్తంభాలు కూలితే వాటి పునరద్ధరణ పనులను తక్షణమే జరిపించాలని, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా సాధారణ స్థాయిలోనే ఉందన్నారు. అయినప్పటికి రానున్న 5 రోజుల్లో భారీ వర్షాలు కురిసే వర్ష ప్రభావిత ప్రాంతాల నుంచి ఏదైన సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిబ్బందిని సమాయత్తపర్చాలని అధికారులకు హితవు పలికారు. మున్సిపాలిటిలు, పంచాయతీ రాజ్, విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను కోరారు. ఎల్ఆర్ఎస్‌లో ధరఖాస్తు చేసుకున్న వాటిని రెగ్యులరైజ్ చేసే విధంగా యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, డీపీఓలను ఆదేశించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు 2024పై ప్రజల నుంచి జిల్లా స్థాయిలో మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారితో వర్క్ షాపు నిర్వహించి వారి నుంచి సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి ప్రభుత్వానికి పంపించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధరణి, ఎల్ఆర్ఎస్ పెండింగ్ ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చొరవ చూపాలని, వారం రోజుల్లో అన్ని ధరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ధరణి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, మ్యూటేషన్ వంటివి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కొత్త రెవెన్యూ యాక్ట జిల్లాలోని మేధావులు రెవెన్యూ పరమైన ప్రముఖులతో ఈ నెల 23న సమావేశంనిర్వహించాలని అదనపు కలెక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.





వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా కలెక్టర్‌లు

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి
- విద్యార్థులకు షూ పంపిణీ



విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**జడ్చర్లటౌన్,ఆగష్టు 20, ప్రభాతవార్త:** విద్యార్థులు బాగా చదివి వందశాంత ఉత్తీర్ణత సాధించాలని,తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆకాంక్షించారు. జడ్చర్ల మండల పరిధిలోని గంగాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో విద్యార్థులు తన సొంత డబ్బులతో ఉచితంగా షూ పంపిణీ చేశారు. సీఎస్ఆర్ కార్యకలాపాల ద్వారా ఇప్పటికే 20పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, మరికొన్ని పాఠశాలల్లో ఆన్‌లైన్ క్లాసుల కోసం టీవీలనే అందజేయడం జరిగిందన్నారు.అధ్యాపకులు కూడా విద్యార్థులపై దృష్టి సారించాలని, ఉత్తమంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈసందర్భంగా పాఠశాల నూతన కాంపాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. శ్రీలక్ష్మీచెన్నకేశం స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



4

ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

# ఎల్ఆర్ఎస్ కింద రెగ్యులరైజ్ చేసుకోవచ్చు

**2020 వరకు ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నవారు అర్హులు**

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 20 ప్రభాతవార్త :** లే అవుట్ల రెగ్యులరైజేషన్ పథకం కింద లే అవుట్‌ల రెగ్యులరైజేషన్‌కై 2020 వరకు దరఖాస్తులు సమర్పించి పెండింగ్‌లో ఉన్నవారు ప్రస్తుతం వాటిని రెగ్యులరైజ్ చేసుకోవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ తెలిపారు. ఇందుకుగాను ఇరిగేషన్, రెవెన్యూ, స్థానిక సంస్థల సంయుక్త బృందాలు సర్వే నిర్వహిస్తున్నాయని తెలిపారు. పెండింగ్ లే అవుట్ల రెగ్యులరైజేషన్ విషయమై ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్/ పంచాయతీ బృందాలు మున్సిపాలిటీ లేదా గ్రామాలలో సందర్శనకు వచ్చిన సమయంలో గతంలో దరఖాస్తుదారులు ఇచ్చిన ఫోన్ నంబర్‌కు ఫోన్ చేస్తారని, దరఖాస్తుతో తోపాటు అప్‌లోడ్ చేసిన అన్ని ధృవపత్రాలు సరైనవిగా ఉన్నట్లయితే లే అవుట్లు రెగ్యులరైజేషన్ చేస్తారని, ఒకవేళ ఏవైనా ధృవపత్రాలు లేనట్లయితే రెగ్యులేషన్ చేస్తారని తెలిపారు. ప్రజలు సర్వే బృందాలకు సహకరించి వారి వారి లే ఔట్లను రెగ్యులర్ చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్‌కు సంబంధించి సందేహాలకు హెల్ప్‌లైన్ నంబర్ 08542 241165కు ఫోన్ చేయవచ్చని ఆయన తెలిపారు.

## ఓటరు సవరణ జాబితా పూర్తి చేయాలి

**అన్ని రాజకీయ పార్టీలో సహకరించాలి**

**సమీక్షలో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి**



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 20 ప్రభాతవార్త :** జనవరి ఒకటి, 2025 ఆధారంగా చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేకసవరణ కార్యక్రమానికి అన్ని రాజకీయపార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. ఓటరు జాబితా ప్రత్యేకసవరణ 2025పై మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల20నుండి బిఎల్ఓలు ఇంటింటి పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారని 18సంవత్సరాలు పైబడిన వారిని కొత్తఓటర్లుగా నమోదు చేయడం,ఓటరుజాబితాలో సవరణలు చేయడం వంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి సైతం రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పు, చేర్పులు, జాబితాలో చనిపోయిన వారి పేర్లను శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పు, తప్పులను సరిదిద్దడం వంటివి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎండి ఇద్రిస్, బిజెపి నుండి రాజేందర్‌రెడ్డి, సిపిఐ నుండి బాలకిషన్, సిపిఐ నుండి కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి ఆడపడుచులకు పెద్దన్న

**కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బండ్ల**



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల ప్రతినిధి ఆగష్టు 20 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గ ధరూర్ మండల రైతు వేదిక భవనంలో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ధరూర్ మండలం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ధరూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 94 మంది ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ అందజేశారు. నన్ను గత ఎన్నికలలో ఆశీర్వ దించి మరొక్కసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరు, పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల తర్వాత కళ్యాణలక్ష్మి /షాదీముబారక్ చెక్కుల పంపిణీ ధరూర్ మండలంలోని పేద ఇంటి ఆడపడుచులకు –మిగతా4లో..

## ఐటి స్ఫూర్తి ప్రదాత రాజీవ్‌గాంధీ..

**ఆయన హయాంలో సుస్థిర పాలన: ఎమ్మెల్యే యెన్నం**

**ఎమ్మెల్యే జిఎంఆర్‌తో కలిసి రాజీవ్‌గాంధీకి ఘన నివాళి**



నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యేలు యెన్నం, జిఎంఆర్, నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 20 ప్రభాతవార్త :** ఐటి స్ఫూర్తి ప్రదాత కోట్ల మంది యువతకు మార్గదర్శి మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధి అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధి జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అశోక్‌టాకీస్ చౌరస్తా, జలసౌధ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆయన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకునే అవకాశం మనకు ఈరోజు లభించిందని, లక్షల మంది యువకులు ఐటిలలో నిష్ణాతులయ్యారని దేశ, విదేశాలలో చదువుకుని ఉద్యోగాలు చేస్తూ పేరు సంపాదించుకుంటున్నారని, కొన్ని వేల కంపెనీలు నేడు భారతదేశంలో ఐటి టెక్నాలజీలపై పని చేస్తున్నాయని, విదేశాల్లో గొప్ప గొప్ప ఐటీ కంపెనీలకు సంస్థలకు కూడా మన దేశపు పౌరులు సీఈఓలుగా ఎండిలుగా, ఛైర్మన్లుగా ఆ స్థాయిలో రాణిస్తున్నారంటే ఆ ఘనత స్వర్గీయ రాజీవ్‌గాంధీ ముందుచూపుతోనే అని, అందుకు నాడు బీజం వేసి, కంప్యూటర్‌ను భారతదేశానికి పరిచయం చేశారని, అన్ని వర్గాల ప్రజలకు దాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు పాఠశాలలో కూడా కంప్యూటర్ విద్యను తీసుకొచ్చి సూపర్ కంప్యూటర్‌ను కూడా తయారు చేయించారని ఆయన గుర్తు చేశారు. అతి కిష్ట పరిస్థితులలో దేశానికి అతిపిన్న వయసులోనే ప్రధానమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించి సుస్థిర పరిపాలనను దేశానికి అందించాలనే సంకల్పంతో –మిగతా4లో..

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- మాదక ద్రవ్యాల బారిన పడితే జీవితం నాశనం
- సహాయం కోసం డయల్ 100, షీ టీమ్స్‌ను సంప్రదించండి
- మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులతో ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 20 ప్రభాతవార్త :** ర్యాగింగ్ చేసిన, విద్యార్థినులను ఆట పట్టించిన, ఈవిటీజింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జానకి ధరావత్ విద్యార్థులకు సూచించారు. జిల్లా షీటీంతో ప్రభుత్వ వైద్య కళాశాల, తిరుమల హిల్స్‌లోని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ షీ టీమ్ అంటే ఏమిటి, ఎలా పని చేస్తుంది, అది వారికి ఎలా ఉపయోగపడుతుంది తెలిపారు. ఈవ్‌టీజింగ్ సోషల్ మీడియా వేధింపులను పెంచడం, మహిళల అక్రమ రవాణా, పోక్సో చట్టం యాంటి ర్యాగింగ్, సెల్ఫ్ డెఫెన్స్, సైబర్ క్రైమ్ షీటీమ్ ఎల్లప్పుడూ ఇలాంటి సమస్యల్లో సహాయం చేస్తుందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే అత్యవసరంగా 8712659365కి ఫోన్ చేసి తమవంతు సమస్యలను చెప్పుకోవచ్చన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఇది అత్యంత అమానుషమని తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని తెలిపారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలని సూచించారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుక్కుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారన్నారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సీనియర్లు ఆదేశించినప్పటికి ఫ్రెషర్లు తమ ఇష్టానికి వ్యతిరేకంగా ఏదైనా చేయడం మానుకోవాలి, విద్య సంస్థల యజమానులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో షీటీమ్ ఇంఛార్జి ఉమెన్ పిఎస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, షీటీమ్ సిబ్బంది పాల్గొన్నారు.




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్పీ జానకి

# నీట మునిగిన పంటలు

### పెబ్బేరు - కొల్లాపూర్ రాకపోకలకు అంతరాయం

**పెబ్బేరు, ఆగష్టు 20 ప్రభాతవార్త:** పెబ్బే రు నుంచి కొల్లాపూర్ వెళ్లే రోడ్డులో కిష్టా రెడ్డి పేట శేరుపల్లి మధ్యలో రోడ్డుపై ఉన్న వాగు వంతెన నిర్మాణాల్లో ఉండగా సోమ వారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వాగు ఉప్పొంగడంతో వాహనాలు రాకపో కలు అంతరాయం ఏర్పడింది. ఉప్పొంగిన వాగును పెబ్బేర్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి పరిశీలించి వాహనాలు అటువైపు వెళ్లకుం డా పెబ్బేర్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీరంగాపురం నుండి కొల్లా పూర్‌కు వాహనాలు మళ్లించగా, వాగును ఆర్ఐ రాఘవేంద్రరావు పరిశీలించారు.

**రోడ్లను పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు**

భారీ వర్షానికి పెబ్బేరు కొల్లాపూర్ మార్గ మధ్యలోని నిర్మాణంలోని శేరుపల్లి వెంకటాపూర్ వంతెన, రోడ్డు పాక్షికంగా కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పెబ్బేరు మండల కాంగ్రెస్ శ్రేణులు పరిశీలిం చి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులను ఆదేశించడంతో అధికారులు పనులు చేపట్టారు. పెబ్బేరు మండలం కిష్టరెడ్డి పేట గ్రామానికి చెందిన రైతు బోయ వీరన్న మూ దున్నర ఎకరాల్లో వరి సాగు చేయగా రాత్రి కురిసిన భారీ పంట నీట మునగడంతో ఆందోళన వ్యక్తంచేస్తున్నా డు. కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, నాయకులు దయాకర్ రెడ్డి, రాములు యాదవ్, సత్యా నారాయణ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, దాసరి రాములు, కె రాము పాల్గొన్నారు.

**అయిజలో..**

**అయిజ, ఆగష్టు 20 ప్రభాతవార్త :** అయిజతో పాటు మండల పరిధిలోని



ఆయా గ్రామాల్లో సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం తెల్లవారు జాముున వరకు భారీ వర్షం కురిసింది. మండల కేంద్రం సమీపంలోని పోగులోని వాగు పొంగిపోర్లడంతో వాగులో తాత్కా లికంగా ఏర్పాటుచేసిన రహదారి మొత్తం కొట్టుకుపోయింది. దీంతో మండలంలోని పులికల్ మీదుగా ఎమ్మిగనూరుకి వెళ్లే ప్రయాణికులకు అంతరాయం ఏర్పడింది. అలాగే అయిజ పట్టణం నుండి కర్నూలుకి వెళ్లే రహదారిలో గల పెద్దవాగు మునుపు ఎన్నడు లేని విధంగా పొంగిపొర్లడంతో ఎక్కడ వాహనాలు అక్కడనే నిలిచిపో యాయి. మండలంలోని దేవబండ, ఉత్తనూరు, తదితర గ్రామాలకు వెళ్లే రహ దారులో గల వాగులు పొంగిపొర్లడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు**

ఇటిక్యాల, ఆగష్టు 20 ప్రభాతవార్త: మండల పరిధిలోని సోమవారం మంగళవారం కురి సిన వర్షాలకు వల్లూరు, సాతర్ల, ఉదండ పురం, చాగాపురం అల్లంపూర్ నియోజకవ ర్గంలోని వివిధ గ్రామాలలోని వాగులు ఉధృతంగా ప్రవహించడంతో గ్రామాల ప్రజ లు వాగులు చాటలేక ఇబ్బందులు పడ్డారు. వల్లూరు గ్రామ సమీపంలో నిర్మించిన రైల్వే ఆర్ఓఆర్ బ్రిడ్జిలో వర్షపునీరు చేరిపోవడంతో ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు అటు ఇటు ఇళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. వల్లూరులో రైల్వే ఆర్ఓఆర్ బ్రిడ్జిలో వర్షపునీరు చేరడంతో కార్యాలయాలకు బ్యాంకులకు వెళ్లలేక శాంతినగర్‌కు వెళ్లి అక్క డి నుంచి అల్లంపూరు చౌరస్తా మీదుగా ఎర్ర వల్లి చౌరస్తాకు చేరుకున్నారు. రాజోలి, శాంతినగర్ గ్రామాల ప్రజలు ఎర్రవల్లి, పెబ్బేరు హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లేందు కు అలంపూరు చౌరస్తా మీదుగా ఎర్రవల్లి పెబ్బేరు వైపు ప్రయాణించి అవస్థలు పడ్డా రు. అలాగే సాతర్ల గ్రామంలో కాజువే స్థా నంలో గ్రామ సమీపంలో బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతుండగా బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడంతో పక్కన రోడ్డు ఏర్పాటు చేయడంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్డు పూర్తిగా కొట్టుకుపోగా గ్రామాల ప్రజలు అటు ఇటు వెళ్లలేకతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం ఉన్నట్లయితేనే బయ టకు రావాలని అధికారులు ప్రజలను కోరుతున్నారు.



పెబ్బేరు: కొట్టుకుపోయిన వాగు బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ఇటిక్యాల: వల్లూరు వాగు ఉప్పొంగడంతో నిలిచిపోయిన రాకపోకలు



అయిజ: భారీ వర్షానికి నీట మునిగిన పంట పొలాలు



అయిజ: బ్రిడ్జిపై నుంచి వరదనీరు పారడంతో పెద్ద వాగు వద్ద నిలిచిన వాహనాలు

## పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

**ఉప్పునుంతల,ఆగస్టు 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోకుండా రైతులను మోసం చేశారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో రుణం పొందిన ప్రతి రైతుకు 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులకు మోసం చేశారన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా నేటికి రైతు రుణమాఫీ అందజేయలేదని, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులు లేవని రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.మండలంలో సగానికి సగం రైతులు రుణమాఫీ పొందలేదని,రుణమాఫీ వచ్చిందా,లేదా అని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని ఆయన అన్నారు. రైతుబంధు, దళితబంధు, కళ్యాణలక్ష్మీ లాంటి పథకాలు నేటివరకు అమలు కాలేదని, పెన్షన్లు, ప్రతి మహిళకు రూ. 2500 అందజేస్తామని హామీ వరకే పరిమితమైందని ఆరోపించారు. హామీలు నిలబెట్టుకోని కాంగ్రెస్ ప్రభుత్వం మాకొద్దు అని ప్రజలు అంటున్నారని అన్నారు. సమావేశంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావుతో పాటు కట్ట గోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు మేడమోని శ్రీనివాసులు, కొత్త శ్రీనివాస్ యాదవ్, చల్ల సంతోష్‌రెడ్డి, చిన్న జంగయ్య, సిహెచ్ సుధాకర్, బాలస్వామి, నవీన్, వెంకటయ్య, మహేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కొత్త రవిందర్‌రావు

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**కల్వకుర్తిరూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన వర్కాల ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినది. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి నగదును సమకూర్చారు. మంగళవారం మృతురాలి కుటుంబాన్ని ఉప్పల వెంకటేష్ సైన్యం బృందం సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సభ్యులు దారమోని గణేష్, తాళ్ల సురేష్, రుక్మొద్దిన్, వెంకట రత్నం, పరుశరాములు, తిరుపతయ్య, కృష్ణ, అర్జున్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బిజినేపల్లి,ఆగస్టు 20 ప్రభాతవార్త :** కురుస్తున్న భారీ వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగశేఖర్‌రెడ్డి సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో భారీ వర్షాలు కురిసినప్పుడు ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. ప్రధానంగా పాతబడ్డ ఇళ్లల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని చెప్పారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్న తరుణంలో చెట్ల కింద ప్రజలు ఉండవద్దు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లరాదన్నారు. నది,నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని చెప్పారు. రోడ్లపై ఎక్కువ మొత్తంలో వర్షపునీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో వాహన చోదకులు జాగ్రత్తగా గమనించి ప్రయాణించాలి. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని కోరారు.



## రుణమాఫీ పొందని రైతులు దరఖాస్తులు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి రమేష్**

**ఉప్పునుంతల,ఆగస్టు 20 ప్రభాతవార్త :** రుణమాఫీ పొందని రైతులు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. వివిధ కారణాల చేత పంట రుణాలు మాఫీ కాని రైతులు తమ పూర్తి వివరాలతో వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. సంబంధిత దరఖాస్తు ఫారంతో పాటు రైతు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్‌కార్డు కలిగి ఉన్నట్లయితే ఆ కాపీని జత చేయాలన్నారు. అదేవిధంగా పట్టాదారు పాసు పుస్తకం రైతు రుణఖాతా పుస్తకము జిరాక్స్ కాపీలను జత చేయాలన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి నేటివరకు బ్యాంక్ స్టేట్‌మెంట్ కాపీలను జతచేసి కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఓ రమేష్ కోరారు.

## భారత్ బంద్ విజయవంతం చేయండి

**మాలల చైతన్య సమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు రవీందర్ దాస్**

**వీపనగండ్ల ఆగస్టు20 ప్రభాతవార్త :**ఎస్సీ,ఎస్టీలను వర్గీకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని ఎస్టీ,ఎస్సీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం జరిగే భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి,అని మాలల చైతన్యసమితి వనపర్తిజిల్లా అధ్యక్షుడు ఏటూరిరవీందర్, అలియాస్ దాస్ ప్రజలను కోరారు.భారత రాజ్యాంగనిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రసాదించిన హక్కులను కాపాడుకునేందుకు దేశంలోని అన్ని ఎస్టీ,ఎస్సీ సంఘాలు ఐక్యంగా కార్యాచరణ ప్రకటించిన నేపథ్యంలో జరుగుతున్న ఈ పోరాటంలో మనమం దరం భాగస్వాములు కావలిసిన అవసరం ఉంది. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ, మోది సర్కారు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగమే ఎస్సీ, ఎస్టీ లో వర్గీకరణ అంశం. ఎస్సీ , ఎస్టీ లను విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చేప్పాల్సిన సమయం ఇది. సుప్రీం కోర్టు తీర్పు ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్రంగా ప్రభావం చూపుతుంది. కాబట్టి ఎస్సీ, ఎస్టీ విద్యార్థిని, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నేతలు, ఇతర పార్టీల నాయకులు అంద రూ భారత్ బంద్‌లో పాల్గొనాలి బుధవారం జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని కోరుతున్నాను.

## ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి

**అమరచింత ఆగస్టు 20 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేసే ప్రజల మన్ననలు పొందాలని అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి అన్నారు. మంగళవారం అమరచింత మండల వ్యసాయ సహాయ అధికారి రాజేష్ నారాయణపేటకు బదిలీ అయిన సందర్భంగా వ్యవసాయ కార్యాల యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా జిఎస్ గోపి మాట్లాడుతూ,మండల వ్యవసాయ సహాయఅధికారిగా రాజేష్ గత ఏడేండ్లుగా అమరచింతలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు బదిలీలు సహజమేనని అయినప్పటికి రాజేష్ బదిలీ అమరచింత రైతులకు బాధాకరమన్నారు. అనంతరం రాజేష్‌ను వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజాప్రతినిధులు ఆయా పార్టీలకు చెందిన నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండలవ్యవసాయ అధికారి ఏఓ వినయ్‌కుమార్, ఏఈఓ లు మల్లేష్, హరిత రెడ్డి, లక్ష్మీ వీరితో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి

## గౌరారంలో డెంగ్యూ వ్యాధిపై ప్రజా అవగాహన

**గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు**

**బిజినపల్లి,ఆగస్టు 20 ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రస్తుత కాలంలో సోకుతున్న జ్వరాలపై అవగాహన, వ్యాధిగ్రస్తులకు మంగళవారం గౌరారం గ్రామంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. లట్టుపల్లి వైద్యాధికారి డా. బి. ఆలోచన మాట్లాడుతూ జ్వరాలపై ప్రతి కుటుంబం అవగాహన కలిగి ఉండాలని, దోమలు కుట్టకుండా, దోమకాటు నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గౌరారంలోని ప్రాథమిక పాఠశాల, ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం, చేతి శుభ్రత పాటింపులపై ప్రత్యేక అవగాహన కల్పించారు. తాగునీటిని మరగకాచి, చల్లార్చి, వడపోసి తాగాలని సూచించారు. దోమలు కుట్టకుండా తీసుకునే నివారణ చర్యలు వివరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. రోగులను పరిశీలించి తగు మందులు, ఆరోగ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లట్టుపల్లి ఆరోగ్య పర్యవేక్షకులు శశికళ, బాలమణి, ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం, నగేష్, యాదగిరి, బొజ్జమ్మ, వరలక్ష్మి, గ్రామ కార్యదర్శి రాధిక, ఉపాధ్యాయులు లక్ష్మి, నూరుల్ హుసేన్, శహీన్ ఫాతిమా, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

### ఇంటింటి సర్వే పూర్తి చేసి ప్రత్యేక ఓటరు జాబితా

# సవరణ పక్కాగా నిర్వహించాలి

**- జనవరి 6న తుది ఓటరు జాబితా.. - నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్


శిక్షణకు హాజరైన అధికారులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 20 ప్రభాతవార్త:**జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి వచ్చే అక్టోబర్ 18వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. మంగళవారం సమీకృత కార్యాలయాల సముదాయాల సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, రెవెన్యూ అధికారులకు ఓటర్ల జాబితా సవరణపై ఒక రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో 793 పోలింగ్ బూతులు ఉన్నాయని, ప్రస్తుతం ఓటర్ జాబితాలో పార్లమెంట్ ఎన్నికల ప్రకారం జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ 3 నియోజకవర్గాల పరిధిలో 7,23,286 మంది ఓటర్లు ఉన్నారని, 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువతీ, యువకులకు ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత బూత్ స్థాయి అధికారులపై ఉందని తెలిపారు. ఓటర్ జాబితా సవరణకు ఇంటింటి సర్వేను చేపట్టాల్సిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సూచనలు చేశారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ ఓటరు జాబితా ప్రకారంగా పరిశీలన చేయాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు, అవసరమైన చోట వివరాల సవరణ చేయాల్సి ఉంటుందని సూచించారు. ఒకే చిరునామాపై ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే మరింత నిశితంగా పరిశీలన చేయాలన్నారు. వచ్చే అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని, వీటిపై సవరణలు,అభ్యంతరాలను నవంబర్ 28వరకు స్వీకరించాలని తెలిపారు. వచ్చే 2025జనవరి 6న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించాలన్నారు. ఓటు హక్కు నమోదు కోసం 18 సం॥లు పూర్తి చేసుకుంటున్న యువతీ, యువకల వివరాలను బూత్ లెవల్ అధికారుల ద్వారా ముందుగానే సేకరించాలన్నారు. ప్రస్తుతం బీఎల్ఓలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు విధిగా తమ బాధ్యతలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. మాస్టర్‌ట్రైనర్ రాజశేఖర్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ తరగతులను అందించారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్‌రావు, మాస్టర్‌ట్రైనర్ రాజశేఖర్‌రావు, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ జాకీర్ అలీ, ఎన్నికల డీటీ రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 20, ప్రభాతవార్త:** అతిచిన్న వయస్సులో ప్రధానిగా ఎన్నికై దేశ ప్రజలకు స్వర్గీయ రాజీవ్‌గాంధీ ఎన లేని సేవలందించారని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి పేర్కొ న్నారు. రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఐటీ రంగానికి మొట్ట మొదటగా పునాది వేసిన దూరదర్శి రాజీవ్ గాంధీ అని, టెలీకమ్యూనికేషన్ రంగాన్ని దేశంలో కొత్త పుంతలు తొక్కించిన ప్రధాని రాజీవ్‌గాంధీ అని ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వ నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు మళ్లించిన మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. యువతరానికి ఉన్నత విద్యను అందించి యువత అభివృద్ధికి పెద్దపీట వేశారని ఆయన పేర్కొన్నారు. ఓటు హక్కు వయస్సు 18 సంవత్సరాలకు కుదించి యువతరాన్ని దేశ భవిష్యత్తులో భాగస్వాములను చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. టెలికాం రంగంలో పెను మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆర్థికంగా భారత్ ఎదగాలంటే టెక్నాలజీ వల్లనే సాధ్యమని విశ్వసించి ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మహిళా సంక్షేమానికి, వాళ్ల అభివృద్ధికై కీలక చట్టాలు తీసుకొచ్చారని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాల వల్ల భారతదేశాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టిందన్నారు. రాజీవ్‌గాంధీ ఇచ్చిన స్ఫూర్తి ఎల్లప్పుడు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా మిగిలిపోతుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ వల్లభ్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఎండీ.హాబీబ్, నాయకులు శ్రీనివాసులు, పలువురు కార్యకర్తలు ఉన్నారు.


జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**కల్వకుర్తిలో....**

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి సాంకేతిక విప్లవానికి నాంది పలికారన్నారు. రాజీవ్‌గాంధీ దేశానికి ఎనలేని సేవలందించారని, దేశంలోని పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి దిగ్విజయంగా అమలు పరిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుస్తకాల రాహుల్, పాండురెడ్డి, రాం పర్వతాలు, షాకేర్, ఏజాస్, గణేష్, రమాకాంత్‌రెడ్డి, ఆంజనేయులు, సంతుయాదవ్ తదితరులు ఉన్నారు.


కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

## మట్టి వినాయకులు ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడండి

**ఆత్మకూర్ ఆగస్టు20 ప్రభాతవార్త :** ఉమ్మడి ఆత్మకూరు మండలంలో మట్టి వినాయకవిగ్రహాలు ప్రతిష్టింపజేసి పర్యావరణాన్ని కాపాడేందుకు మండప నిర్వహకులు ప్రతిఒక్కరూ సహకారం అందించాలని ఆత్మకూర్ సర్కిల్‌ఇన్స్పెక్టర్ శివకుమార్ ఎస్సై నరేందర్ వెల్లడించారు. త్వరలో జరగనున్న వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రోజు ఆత్మకూరులోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మండప నిర్వాహకులకు ప్రత్యేక అవగాహన ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సేమ్ మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలు ప్రశ్నింపజేసి వినాయకుల ఉత్సవాలను శాంతి సామరస్యంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని మండపాలు ఏర్పాటు చేసి నిర్వాహకులు పూర్తి బాధ్యత తీసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా నిర్వహించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రంగురంగులు పూసిన వినాయక విగ్రమాలను ఏర్పాటు చేసి అనంతరం కృష్ణానదిలో నిమజ్జనం చేయడం మూలంగా నీరు కలుషితమై ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురై అవకాశమున్న నేపథ్యంలో పర్యావరనాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అచలపక్ష పార్టీల నాయకులు ప్రముఖులు రహమతుల్లా, లక్ష్మీకాంత్ రెడ్డి ,గడ్డమీది శ్రీనివాసులు ,తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.


సర్కిల్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సిఐ శివకుమార్

## సిఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మాజీ జడ్పి చైర్మన్ సరిత

**గద్వాల , ఆగస్టు 20 ప్రభాతవార్త :** రాఖీ పండుగ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత రాఖీ కట్టారు. రాఖీ పండుగ వేళ రాఖీ కట్టిన సరితతో పాటు రాష్ట్రంలోని ప్రతి ఆడ బిడ్డ జీవితంలో పండు వెన్నెల లాంటి ఆనందాలు వెల్లివిరియాలని మనసారా కోరుకుంటున్నట్లు సిఎం అన్నారు. సరితతో పాటు హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి,మహిళ ప్రజాప్రతినిధులు ఉన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

**మూసాపేట,ఆగస్టు 20 ప్రభాతవార్త :** మండలంలోని స్ఫూర్తితండాలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద అంజ్యానాయక్ కుమారుడు నరసింహులు నాయక్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నరసింహులు నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు శెట్టి శేఖర్, చక్రాపూర్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణ, కొండపల్లిలక్ష్మారెడ్డి,స్ఫూర్తితండా గ్రామ అధ్యక్షులు గోపాల్‌నాయక్, తండా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవినాయక్, కాట్రవత్ రవినాయక్, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజనకు దరఖాస్తుకు అవకాశం కల్పించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం**

**అమరచింత ఆగస్టు 20 ప్రభాతవార్త:**కొత్తగాపాస్ బుక్కులు పొందిన రైతులకు పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి యోజనకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల తహశీల్దార్ రమేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ప్రారంభమై ఐదు సంవత్సరాలు గడుస్తున్నా పాత వారికే ఏడాదికి మూడుసార్లు రెండువేలు రైతులఖాతాలో జమ చేస్తున్నారని గత ఐదు సంవత్సరాలుగా కొత్త పాస్ బుక్కులు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవడానికి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పట్టా పొందిన ప్రతి రైతుకు పిఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏడాది రైతు భీమా రైతు బంధు పథకానికి కొత్త పాస్ బుక్కులు పొందిన రైతులకు అవకాశం కల్పిస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం మాత్రం రైతులకు అవకాశం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ చొరవ తీసుకొని పీఎం కిసాన్ యొజన పతకం కి ప్రత్యేక నోటీఫికేషన్ విడుదల చేసి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని ఆయన కేంద్ర మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శంకర్, మోహన్ ,మల్లేష్ ,నిశాంత్ ,షేక్ పాషా ,తదితరులు పాల్గొన్నారు.


పిఎం కిసాన్ సమ్మాన్ యోజనకు దరఖాస్తుకు అవకాశం కల్పించాలని తహశీల్దార్ కు వినతి పత్రం

## ఎంపీ మల్లురవిని సన్మానించిన నాయకులు



**ఇటిక్యాల ఆగస్టు 20, ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ మల్లురవి ని మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు జోగుల రవి, వెంకటేష్ యాదవ్, మధు నాయుడు, కలిసి సన్మానించారు. ఆయనకు కలిసిన వారిలో ఉమాపతి నాయుడు, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏఈఓ కల్పనకు సన్మానం


ఏఈఓను సన్మానిస్తున్న దృశ్యం

**ఉట్కూర్,ఆగస్టు 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో ఏఈఓగా విధులు నిర్వహిస్తున్న కల్పన బదిలీపై వెళ్లడంతో ఆమె చేసిన సేవలను, వ్యవసాయానికి సంబంధించి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించి అందరి అభిమానాన్ని పొంది మంగళవారం బదిలీపై వెళ్తున్న సందర్భంగా రైతులు, గ్రామ పెద్దలు, యువకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిరీష, మల్లేష్, మల్లారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, రమేష్‌గౌడ్, రాజుగౌడ్, శ్రీనివాసులు, రవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జూలూరి రమేష్‌బాబు జన్మదిన వేడుకలు

**కల్వకుర్తిటౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త:**ప్రముఖ పారిశ్రామిక వేత్త, నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కల్వకుర్తి శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్‌బాబుజన్మదిన వేడుకలను మంగళవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కల్వకుర్తి లయన్స్‌క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో జూలూరి రమేష్‌బాబును శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్‌ను కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జూలూరి రమేష్‌బాబు చేస్తున్న సామాజిక సేవలను నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ లు కొనియాడారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, గోవింద శ్రీనివాస్, కంది ప్రవీణ్, గుబ్బ కిషన్, పోలరాజు, పాపిశెట్టి శ్రీనివాస్, పూరి రమేష్, విజయ్‌కుమార్, శ్రీనివాస్, సంపత్, వీరేష్, వెంకటేష్, మిర్యాల రాజయ్య, ఉప్పు ఆంజనేయులు, కోటాల గడ్డ రవి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, రవిగౌడ్, తిరుపతయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.


జూలూరి రమేష్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కలిమిచెర్ల రమేష్


జూలూరి రమేష్‌బాబును సన్మానిస్తున్న నాయకులు

## ఆర్టీసీ మహిళ కండక్టర్‌ను సన్మానించిన ఆర్టీసీ ఎండీ

**గద్వాల టౌన్ ఆగష్టు 20 ప్రభాతవార్త:** టీజీఎస్ ఆర్టీసీ గద్వాల డిపో బస్సులో గర్భిణికి పురుడు పోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైద రాబాద్ బస్ భవన్‌లో మంగళవారం సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ గద్వాల ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ భారతీ, డ్రైవరి అంజి, స్టాఫ్ నర్సు అలివేలు మంగలను ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్ లలో పుట్టిన పిల్లలకు జీవితా కాలపు ఉచిత బస్ పాస్ ను ఇవ్వాలని గతంలో యాజ మాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు గద్వాల ఆర్టీసీ బస్సులో జన్మినించి చిన్నారికి బర్త్‌డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు సజ్జనార్ తెలిపారు. సోమవారం గద్వాల మండలం కొండపల్లికి చెందిన నిండు గర్భిణీ సంధ్య గద్వాల్ నుండి వనపర్తికి హెల్త్ చెకప్ కోసం గద్వాల్ ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా పురిటి నొప్పులు తీవ్రమయ్యాయని గమనించిన మహిళా కండక్టర్ భారతి, స్టాఫ్ నర్సు అలివేలుమంగ, ప్రయాణికుల సహాయంతో బస్సులోనే ప్రసవం చేశారు. సంధ్యపండంటి ఆడబిడ్డకు జన్మినిచ్చిన సంగతి తెలిసిందే,ఇందుకుగాను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ బస్సులో గర్భిణీకి పురుడు పోసి మానవత్వం చాటుకున్న సిబ్బందికి, స్టాఫ్ నర్సును సన్మా నించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ ఎండీ సజ్జనారుకు కండక్టర్ భారతి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఆర్టీసీ డీఎం సీహెచ్ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మహిళ కండక్టర్‌ను సన్మానిస్తున్న ఆర్టీసీ ఎండీ

## పెబ్బేర్‌లో ఎంపి మల్లు రవి పర్యటన

**పెబ్బేర్ ఆగష్టు 20 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపల్ పరిధిలోని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి కాంగ్రెస్ గవర్నమెంట్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కటి ప్రజ లకు అవగాహన కలిగి ంచడం జరిగింది. 200 యూనిట్లు ఉచిత కరెంటు స్వయంగా సాకలి నరసింహఅనే ఇంటికి వెళ్లివారి కరెంట్ బిల్లును గ్యాస్‌సబ్సిడీ బిల్లును పడిన లేవని చూసి తెలుసుకోవడం జరిగింది. అలాగే ఎవరికైనాఉచిత కరెంటుగాని సిలిండర్ సబ్సిడీ రానీయడల నా దృష్టికి తీసుకొస్తే దాన్ని ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే రుణమాఫీలో రెండు లక్షల వరకు ఎవరికైతే రాని యెడల వ్యవసాయ అధికారిని సాంప్రదించి తమ వివరాలను వెల్లడియాలని ఏమన్నా తప్పొప్పులు ఉంటే సరిచేసి ఆ రిపోర్టు కలెక్టర్ కి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రెండులక్షల కంటే ఎక్కువ అప్పుఉన్న వాళ్లు2లక్షలు పెట్టి మిగతా అప్పు కడితే అమౌంట్ వెంటనే తిరిగి రెండు మూడు రోజుల్లో అకౌంట్లో వేయబడుతుందని వారు తెలియజేశారు.


ఇంటికి వెళ్లి కరెంటు బిల్లు, గ్యాస్ సబ్సిడీ గురించి అడిగి తెలుసుకుంటున్న మల్లు రవి

## గౌరారంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన

**బిజినపల్లి, ఆగష్టు 20 ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రస్తుత కాలంలో సోకుతున్న జ్వరాలపై అవగాహన, వ్యాధిగ్రస్తులకు మంగళవారం గౌరారం గ్రామంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. లట్టుపల్లి వైద్యాధికారి డా.బి. ఆలోచన మాట్లాడుతూ జ్వరాలపై ప్రతి కుటుంబం అవగాహన కలిగి ఉండాలని, దోమలు కుట్టకుండా, దోమకాటు నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గౌరారంలోని ప్రాథమిక పాఠశాల, ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం, చేతి శుభ్రత పాటింపులపై ప్రత్యేక అవగాహన కల్పించారు. తాగునీటిని మరగకాచి, చల్లార్చి, వడపోసి తాగాలని సూచించారు. దోమలు కుట్టకుండా తీసుకునే నివారణ చర్యలు వివరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. రోగులను పరిశీలించి తగు మందులు, ఆరోగ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లట్టుపల్లి ఆరోగ్య పర్యవేక్షకులు శశికళ, బాలమణి, ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్‌సలీం,నగేష్, యాదగిరి, బొజ్జమ్మ,వరలక్ష్మి, గ్రామకార్యదర్శి రాధిక, ఉపాధ్యాయులు లక్ష్మి, నూరుల్ హుసేన్, శేహీన్ ఫాతిమా, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాల ఎదుట శిక్షణ డాక్టర్ల ఆందోళన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 20 ప్రభాతవార్త:** పనిచేస్తున్న ప్రదేశంలో మహిళలకు భద్రత పరమైన చర్యలు చేపట్టాలని మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా మెడికల్ కళాశాల ముందు ఎండలో భైఠాయించి శిక్షణ పొందుతున్న డాక్టర్లు, ప్రొఫెసర్స్ ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే... ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని కొలకత్త నగరంలో శిక్షణ పొందుతున్న మహిళా డాక్టర్‌పై లైంగిక దాడి చేయడమే గాక, అతి కిరాతకంగా సభ్యసమాజం తలదించుకునేలా హత్య చేసిన దుర్మార్గులైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ హత్య ఘటనలో పాల్గొన్న నిందితులకు రాజకీయ పరమైన పలుకబడి ఉండవచ్చునని,వాళ్లను కాపాడే విషయంలో కేసులను,పోస్టు మార్టం రిపోర్టును తారుమారు చేస్తారేమోనని శిక్షణ డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ కేసును ఆత్మహత్యగా చిత్రీకరించి, నిందితులను కాపాడుటకు వెస్ట్ బెంగాల్ ప్రభుత్వమే ప్రయత్నించడం చాలా దుర్మార్గమన్నారు. దేశంలోని అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటగా స్వీకరించి విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుగుణ, డాక్టర్లు శిరీష, దినకర్‌రెడ్డి, జుబేర్, రుక్మిణి, ప్రియాంక, అరుంధతి, ఉస్మా, విద్యార్థులు ఉన్నారు.

## కంపౌండ్ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

**రాజాపూర్,ఆగష్టు20 ప్రభాతవార్త:** మండలంలోని కుచ్చర్‌కల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కంపౌండ్ గోడ నిర్మాణానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాల కంపౌండ్ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో మినరల్‌వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తానని అన్నారు. పాఠశాల నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. వచ్చే ఏడాది విద్యార్థులకు షూతో పాటు బ్యాగు, వాటర్ బాటిల్ ప్రతి సంవత్సరం ఇస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 42వ సారి రక్తదానం

**మహబూబ్‌నగర్,ఆగష్టు 20 ప్రభాతవార్త:** సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్ రక్తదానం చేశారు. వనపర్తి జిల్లా కల్వరాల గ్రామానికి చెందిన 11 నెలల చిన్న బాబు అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ ఆసుపత్రిలో చేరగావైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు బాబుకు రక్తం చాలా తక్కువగా ఉందని ఓ పాజిట్ రక్తం అవసరం పడుతుందని సూచించారు. విషయం తెలుసుకున్న టంకరి శివప్రసాద్ యాదవ్ వెంటనే స్పందించి స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. దీంతో ఇప్పటికి 42వ సారి రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాల పండగ

**మూసాపేట,ఆగష్టు 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చక్రపూర్ గ్రామాల్లో మంగళవారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాలు జరుపుకున్నారు. ప్రజలందరిని చల్లంగా చూడవమ్మా మా పోచమ్మ అంటూ మహిళలు పూనకంతో భక్తిని చాటారు. గ్రామాల్లోని ప్రధాని వీధిలో బోనాలతో ఊరేగింపు చేసి పోచమ్మ ఆలయం చేరుకున్నారు. ఊరబోనం వారసులు అమ్మవారికి బోనాలను నైవేద్యంగా అర్పించారు. కార్యక్రమంలో పోరాబోనం వారసులు తొండ బాలయ్య, గంటల లక్ష్మీనారాయణ, గజ్జలి రాములు,నగేష్, బ్రహ్మయ్య, గూరకొండ ఆంజనేయులు, గోపాల్‌గౌడ్, శేఖర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, బోయ విష్ణు, దోకూర్ శ్రీహరి, అర్జున్, కురుమూర్తి, కందూరు తిరుపతయ్య, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**అడ్డాకుల,ఆగష్టు 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాచాల గ్రామానికి చెందిన యువకుడు వడ్ల రామచంద్రి గుండె పోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న మండల మాజీ జడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి యువకుని ఆకస్మిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ అంత్యక్రియలకు రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు గంగారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ చక్రపాణిరెడ్డి, రవిందర్‌రెడ్డి, రాములు, రామకృష్ణ, చెన్నకేశవులు, ఆంజనేయులు, బాలరాజ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారి ఘనంగా సన్మానం

**అడ్డాకుల,ఆగష్టు 20 ప్రభాతవార్త :** మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు 11 సంవత్సరాల నుంచి విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం రైతువేదికలో రైతులు వీడ్కోలు సన్మానం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు, రైతులు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడికి వెళ్లినా తమ సేవలను ప్రజల మదిలో ఉండేటట్లు రైతులకు ఉత్తమమైన సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు జితెందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి నాగార్జునరెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షులు తిరుపతిరెడ్డి, పెద్దమందడి మండల పార్టీ అధ్యక్షులు వేణుయాదవ్, మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపిటిసిలు, రైతులు, నాయకులు, వ్యవసాయ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా నరెందర్

**మహ్మదాబాద్,ఆగష్టు 20 ప్రభాతవార్త:** మండల వ్యవసాయ అధికారిగా నరెందర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న మండల వ్యవసాయ అధికారి కృపాకర్‌రెడ్డి బదిలీపై వెళ్లడంతో ఇక్కడికి గండీడ్ మండల వ్యవసాయాధికారిని ప్రణీ ఇంచార్జిగా వ్యవహరించారు. రాజాపూర్ మండలంలో పని చేస్తున్న వ్యవసాయ అధికారి నరెందర్ బదిలపై మహ్మదాబాద్ మండలానికి వచ్చి మంగళవవారం బాధ్యతలు స్వీకరించారు.

# పెండింగులో ఉన్న రుణ ఖాతాలకు త్వరలోనే ఆదేశాలు

**వీపనగండ్ల ఆగష్టు 20 ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న రెండు లక్షల రుణమాఫీ పెండింగులో ఉన్న ఖాతాలకు ప్రభుత్వం నుండి త్వరలో ఆదేశాలు వస్తాయని అవి వచ్చిన వెంబడే రైతుల నుండి సేకరిస్తున్న దరఖాస్తులను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని వనపర్తి జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం నాడు వీపనగండ్ల మండలంలో పర్యటించారు. సంగినేనిపల్లి వీపనగండ్ల పుల్గర్‌జెర్ల తూముకుంట ఎరువుల పురుగుమందుల షాపులను ఆయన తనిఖీ చేశారు. వాటిలో రికార్డులను పరిశీలించి అవి సరిగ్గాల ఉండేటట్లు స్టాకు రిజిస్టర్లు చూసుకోవాలని ఆయన సూచించారు. వివిధ గ్రామాలలో రైతులు వేస్తున్న పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. వారు వేసిన పంటల భూములపై ఆయన వెళ్లి పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం రైతు నేస్తం అనే అంశం మీద రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ కార్యక్రమం ద్వారా రైతులకు పంటలపై వస్తున్న చీడపీడలు వాటిని నివారణ తో పాటు వరి నాట్లు వేసే పద్దతులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతులు రెండు లక్షల రుణమాఫీ కానీ వారు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. అదే విధంగా రెండు లక్షల కన్నా పై బడిన రుణాలు ఏవైతే ఉన్నావో వాటిని కూడా ప్రస్తుతం రైతులెవరూ కట్టవద్దని ప్రభుత్వం నుండి రెండు లక్షలకు పై బడిన రైతులతో పాటు పెండింగులో ఉన్న రైతు రుణాలు ఏవైతే ఉన్నావో వాటికి త్వరలో స్పష్టత వస్తుందని ఆ విషయము మాకు ప్రభుత్వం తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ప్రస్తుతం రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అవి నాలుగు వేలకు పైగా రుణాలు పెండింగులో ఉన్న దరఖాస్తులు రైతుల నుండి అందడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంకా మిగిలిన రైతులు ఎవరైతే ఉన్నారో వ్యవసాయ కార్యాలయంలో రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఇప్పటికీ మొదట ఏదైతే ప్రకటించిందో అదే ప్రకారంగా రుణమాఫీ కేటాయించిన డబ్బులు ప్రభుత్వ ఖాతాలో ఉన్నాయని దానికి సంబంధించి పెండింగులో ఉన్న రైతుల ఖాతాలు క్లియర్ అయిన వెంటనే వారి ఖాతాలోకి డబ్బులు మళ్లించి రెండు లక్షల రుణమాఫీకి వర్తింపచేయడం జరుగుతుందని అప్పుడు 2 లక్షలు పై బడిన రైతులు ఎవరైతే ఉన్నారో మిగతా అమౌంట్‌ను బ్యాంకులకు చెల్లించాలని ఆయన రైతులకు సూచించారు. త్వరలో పెండింగు దరఖాస్తుల క్లియరెన్సు స్యూల్ లాగిన్ ప్రభుత్వం విడుదల చేస్తుందని అప్పటివరకు రైతులు కొంత వేచి చూడాలని ఎవరు ఆందోళన చెందవద్దని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆయనతో పాటు వీపనగండ్ల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ ఏఈఓ రజిత, తూముకుంట ఏఈఓ మానస ఉన్నారు.


ఆన్‌లైన్ సమావేశంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి

**రైతుల నుండి 4000 పెండింగు దరఖాస్తుల స్వీకరణ**

**జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి**

# బీఆర్ఎస్ కల్లబొల్లి మాటలు నమ్మే స్థితిలో లేరు

- ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు

**వంగూరు, ఆగష్టు 20 ప్రభాతవార్త:** 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేసి రాష్ట్రాన్ని దౌర్భగ్య పాలు చేశారని, నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ఆసత్య ప్రచారాలు చేయడం బీఆర్ఎస్ నాయకులకు సిగ్గుచేటుకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు విమర్శించారు. మంగళవారం వంగూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రూ.2లక్షల రుణమాఫీని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ ఏక కాలంలో రుణమాఫీ చేస్తే రైతన్నలందరు రుణమాఫీ సంబురాలు చేసుకుంటున్న తరుణంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తప్పుదోవ పట్టించే విధంగా ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. 3 విడతలుగా రుణమాఫీ ప్రకటించి అమలు పర్చడం జరిగినప్పటికి బీఆర్ఎస్ నాయకులు లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తూ రైతులకు రుణమాఫీ జరగడం లేదని ప్రచారాలు చేస్తూ ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. రుణమాఫీ విషయంలో తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డులో పేర్లు సరిగ్గా లేకపోవడం వల్ల బ్యాంక్‌లో ఖాతాకు ఉన్న పేర్లు సరిపోకపోవడం వల్ల రుణమాఫీ కాలేదని, అలాంటి రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి రుణమాఫీ అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపడతారని ఆయన సూచించారు. తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేందుకు నిందలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకుల మాటలను రైతులు ఎవ్వరు నమ్మకూడదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు మధుకర్‌రెడ్డి, నాయకులు యాదగిరిరావు, తిరుమలేష్, వెంకట్‌రెడ్డి, జంగయ్య, రఫి, పాండు, విష్ణు, కృష్ణ, చెన్నయ్య, శంకర్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు

# సామాజిక సేవలో లయన్స్‌క్లబ్ కల్వకుర్తికి ప్రత్యేక స్థానం

**కల్వకుర్తిటౌన్, ఆగష్టు20 ప్రభాతవార్త:** సామాజిక సేవ కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్‌కు ప్రత్యేక స్థానమని కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిని, లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్‌బాబులు అన్నారు. మంగళవారం లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా బస్టాండ్‌లో 400 మంది ప్రయాణీకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని డిపో మేనేజర్ సుభాషిని, జూలూరి రమేష్‌బాబులు ప్రారంభించి మాట్లాడారు. సమాజంలోని విభిన్న వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, వైద్య శిబిరాల ఏర్పాటు, అన్నదాన కార్యక్రమాలతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. క్లబ్ రీజియన్‌లోనే అగ్రస్థానంలో ఉండేలా సామాజిక సేవలు చేస్తానని రమేష్ తెలిపారు. అనంతరం లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో జూలూరి రమేష్‌బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి గోవింద శ్రీనివాస్, సభ్యులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, అప్పాయిపల్లి శ్రీనివాస్, గుబ్బ కిషన్, రమేష్, రవిగౌడ్, గోవిందు కృష్ణ, కంది ప్రవీణ్, పోల రాజు, రాఘవేందర్, పాపిశెట్టి శ్రీనివాస్, దుగ్గి వెంకటేష్, జూలురు వీరేష్ తదితరులు ఉన్నారు.


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## యువత ప్రజా సమస్యలపై ఉద్యమించాలి : డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు

**అమరచింత ఆగష్టు 20 ప్రభాతవార్త :** యువత డ్రగ్స్ మత్తు పదారాలకు దూరంగా ఉండి ప్రజా సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ యువతకు పిలుపునిచ్చారు. బుధవారం అమరచింత మండలం కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అమరచింత మండలంలోని అన్ని గ్రామాలలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో సర్వే నిర్వహించామని తెలిపారు. అనేక గ్రామాలలో వీధి లైట్లు లేకపోవడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే అధికారులు ఆయా గ్రామాలకు వీధిలైట్లు వేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గ్రామాలలో డ్రైనేజ్ కాలువలు నిండిపోయి పూడికలు తీయకపోవడం వల్ల దోమలు విపరీతంగా ఉన్నాయని ప్రజలకు విష జ్వరాలు వ్యాపించే అవకాశం ఉందని వెంటనే అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామాలలో వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల కు ఆర్టీసీ బస్సులు వెయ్యాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్ , చంటి , మోహన్, మన్యం, మహేష్,ప్రవీణ్, ప్రతిష్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

# శ్రీనునాయక్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా నిలుస్తాం

**అచ్చంపేట, ఆగష్టు 20 ప్రభాతవార్త:** అచ్చంపేట సమీపంలో పశువుల సంత వద్ద సోమవారం సాయంత్రం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ శ్రీనునాయక్ మృతి చెందాడు. శ్రీనునాయక్ అమ్రాబాద్ మండలం ఈగలపెంట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. మంగళవారం శ్రీనునాయక్ కుటుంబాన్ని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ శ్రీనునాయక్ మృతదేహనికి జిల్లా ఎస్పీ గైక్వాడ్‌వైభవ్ రఘునాథ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తోబుట్టువులతో రక్షాబంధన్ పర్వదిన వేడుకలను ఎంతో ఆనందంగా గడుపుకోవాల్సిన సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధకరమన్నారు.


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన తప్పనిసరి ఉండాలి

**గద్వాల ఆగష్టు20 ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులు,దోమ కాటు వల్ల వచ్చే డెంగీ, మలేరియా వ్యాధుల పట్ల విద్యార్థులు, ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా మలేరియా ఇంచార్జి రామకృష్ణ అన్నారు. మంగళవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణ కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల యందు సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు, కాలనీ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా ఇంచార్జి రామకృష్ణ మాట్లాడుతూ దోమల నియంత్రణకు దోమ తెరలు వాడాలని అన్నారు. పాఠ్యాంశాల్లో పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ అనే అంశాలను పొందు పర్చినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే ని డ్రై డేగా పాటించాలని చెప్పారు. జ్వరాలు రాకుండా, సీజనల్ వ్యాధుల భారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాచి చల్లార్చిన క్లోరినేషన్ చేసిన నీటిని త్రాగాలని అన్నారు. ఆహారంపై ఈగలు వాలకుండా మూతలు పెట్టి ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తినే ఆహారం పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. పాఠశాలల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాల బాలికలు విద్యార్థి దశ నుండే ఆరోగ్య సూత్రాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శివన్న, సుమిత్, చందర్ రెడ్డి, జిల్లా ఏపీడమాలజీ కోఆర్డినేటర్ హనుమంతు, ఏఎన్ఎం , ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.


సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రామకృష్ణ

# నవోదయలో సద్భావన దినోత్సవం

**బిజినేపల్లి,ఆగష్టు20 ప్రభాతవార్త :** స్వర్గీయ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవవారం సద్భావన దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి. భాస్కర్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ జి. జానకిరాములు, మంజల, భారతి, బాలాజీనాయక్, భాస్కరాచారి పాల్గొన్నారు. అనంతరం ఎన్‌సిసి క్యాడెట్‌లు, విద్యార్థులు మొక్కలు నాటారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**చిన్నచింతకుంట,ఆగష్టు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం కళ్యాణలక్ష్మి, షాదీము బారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పంపిణీ చేయనున్నారని తహసిల్దార్ కృష్ణయ్య తెలిపారు. మండలంలోని ఆయాగ్రామాలకు113 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు కావడంజరిగిందన్నారు. ఆయా గ్రామాల్లోని మంజూరైన లబ్దిదారులు తప్పక హజరు కావాలని తహసిల్దార్ కోరారు.

## భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాలు

**కొత్తకోట ఆగష్టు 20 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణంలోని మంగళవారం గణేష్ నగర్ కు చెందిన రచ్చబండ మహిళలు బోనాల కుండలు ఎత్తుకొని శోభయానంగా ఘనంగా పోచమ్మ ఆలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. శ్రావణ మాసంలో పోచమ్మ తల్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకోవడం అనవాయితీగా వస్తుంది. అదే విధంగా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో పోషమ్మ పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ కాలనీ నాయకులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నవీన్ కుమార్, దినేష్ పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

**వెల్దండ,ఆగష్టు 20 ప్రభాతవార్త:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుంచి ధరఖాస్తులు స్వీకరించి ఓటు హక్కును నమోదు చేయాలని డీటీ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బీఎల్ఓలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీటీ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని 30 పోలింగ్ బూతుల్లో 2024-25 ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు.తప్పులు లేకుండా ఓటరు నమోదును తయారు చేయాలన్నారు.బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ ఓటరు జాబితా ప్రకారంగా పరిశీలన చేయాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు, అవసరమైన చోట వివరాల సవరణ చేయాల్సి ఉంటుందని సూచించారు. ఒకే చిరునామాపై ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే మరింత నిశితంగా పరిశీలన చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, బీఎల్ఓలు తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులకు భూమి పూజ

**కొత్తకోట ఆగష్టు 20 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపల్ కేంద్రంలోని సూర్ మార్కెట్ గల్లీలో..టియుఎఫ్ఐడిసి నిధుల నుండి నిధులు మంజూరు కాగా మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్, బిఆర్ఎస్ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు సంధ్య చింతల పల్లి రవీందర్ రెడ్డి, ఖాజా మైనోద్దీన్, పద్మ అయ్యన్న, ఎరుకలి తిరుపతయ్య, చీర్ల నాగన్న సాగర్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, తహెసీన్ వహీద్ అలీ, మాజీ ఎంపిటిసి సుమిత్ర వామన్ గౌడ్,బిఆర్ఎస్ నేత వినోద్ సాగర్, చర్లపల్లి మాజీ సర్పంచ్ శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చౌడేశ్వరి మాత అఖండ జ్యోతుల ఊరేగింపు

**నారాయణపేట టౌన్,ఆగష్టు 20 ప్రభాతవార్త:** పట్టణంలోని బ్రాహ్మణవాడి తొగట వీరక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చౌడేశ్వరిమాత అఖండ జ్యోతుల ఊరేగింపును మేళతాళాలు, భజన సంకీర్తనలతో పురవీధుల గుండా వైభవంగా నిర్వహించారు. అంతకు ముందుదేవాలయంలో అమ్మవారికి సుప్రభాతసేవ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, విశేష పూజలతో పాటు పుష్పాలంకరణ, మహా మంగళహారతి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలోహాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో తొగుట వీరక్షత్రియ సంఘం సభ్యులు, భక్తులు, మహిళలు, పట్టణ ప్రజలు ఉన్నారు.

## కన్నుల పండువగా రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

**నారాయణపేట టౌన్,ఆగష్టు 20 ప్రభాతవార్త:** పట్టణంలోని పరిమళపురం వీధిలో గల గురు రాఘవేంద్రస్వామి దేవాలయంలో స్వామివారి 353వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పూర్వారాధనను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రభాతం, నిర్మల్యం, పంచామృతాభిషేకం, మహాపూజ, తులసి అర్చన రాఘవేంద్ర స్వామివారి అష్టోత్తర పారాయణం మహానైవేద్యం, అష్టోదకం, అలంకార పంక్తి భోజన పల్లకిసేవాడోలోత్సవం మహామంగళహారతి సర్వసేవా సర్వదర్శనం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. జ్యోతిష్య పండితులు విద్వాన్ అనిల్ దేశాయి ధార్మిక ప్రవచనం చేస్తూ కొలిచే వారికికొంగు బంగారమై విరాజిల్లుతూ నిత్యపూజలు అందుకొంటున్న రాఘవేంద్రస్వామి సేవలు అపారమని ప్రతి ఒక్కరు స్వామివారి సేవలో తరించాలని అన్నారు. కార్యక్రమంలో అర్చకులు నర్సింహచారి, ధరణి ధర్, శేషు,నర్సింహ, నారాయణ రావు,వేణు, ప్రహ్లాద,ప్రసాద్, సంజీవ్, గోపాల్‌రెడ్డి, రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి

**పెబ్బేర్ ఆగష్టు 20 ప్రభాతవార్త:** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన డాక్టర్ శ్రీహరినాథ్ రెడ్డి నియమితులైనారు. గతంలో పాన్‌గల్ ప్రాథమక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విధులు నిర్వహిస్తున్నారు. పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు హాజరై వైద్య సిబ్బందితో ముఖాముఖి పరిచయం చేసుకొని, సీజనల్ వ్యాధుల గురించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యల గురించి వైద్య సిబ్బంది అడగడం జరిగింది, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ చంద్రశేఖర్, హెల్త్ సూపర్వైజర్ స్టాఫ్ అమృతమ్మ, నీలమ్మ, స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్,మహిళా ఆరోగ్య కార్యకర్తలు , ఓపి సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి ఆడపడుచులకు పెద్దన్న

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కొందరు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావడం లేదంటూ అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారు. అలాంటివి ఏమీ లేవు ప్రతి ఒక్కరు కళ్యాణలక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలని ప్రతి ఒక్క మహిళకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందిస్తామని అన్నారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు అధికార పార్టీలోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేరడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సీఎం సహకారంతో గతంలోగద్వాలను ఏవిధంగా అభివృద్ధి చేసుకున్నాము. భవిష్యత్తులో కూడా అదే విధంగా నా వంతు సహాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఆలయం కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ విజయ్, డి.వై.రామన్న , దర్శలీ, రాఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, మహబూబ్, వీరన్నగౌడ్,నాగన్న, విజయ్‌రెడ్డి, శ్రీరాములు, రాఘవేంద్ర రెడ్డి, ఆనంద్ రెడ్డి, రంగస్వామి, రాఘవేంద్ర రెడ్డి, హనుమంతు రెడ్డి, దౌలన్న ,గోవర్ధన్ రెడ్డి, బషీర్, హనుమంతు, అంజి, సాగర్,నర్సింహులు, నాసిర్,యువ నాయకులు, పురుషోత్తం రెడ్డి, సంజీవ్, కృష్ణ, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటి స్ఫూర్తి ప్రదాత రాజీవ్‌గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నోఒడిదుడుకులను ఎదుర్కొని స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత రాజీవ్‌గాంధీకే చెల్లిందని ఆయన స్పష్టం చేశారు. సొంత సెక్యూరిటీ వారి తల్లిని దారుణంగా చంపితే మనసులో దు:ఖాన్ని ఉంచుకుని దేశాన్ని అస్థిరత్వం పాలు కాకుండా మన శత్రుదేశాలు పనిన్న కుట్రలో పడకుండా జాగ్రత్తగా మన దేశాన్ని సుస్థిరంగా ఉంచడానికి ఆయన చేసిన కృషి అభినందనీయమని అన్నారు. విప్లవాత్మమైన కార్యక్రమాల్లో భాగంగా అరుణాచల ప్రదేశ్ రాష్ట్రంగా, మిజోరంలో శాంతిని నెలకొల్పడంలోనూ ఆ తర్వాత భారతదేశంలో అంతర్భాగంగా చేయడంలో ఆయన కృతార్థులయ్యారు. టెర్రరిస్టు సంస్థలతో చర్చలు జరిపి దేశంలో శాంతి, సుస్థిరమైన పరిపాలనను అందించే విధంగా ఆయన కృషి చేశారు.అంతేకాక ఆనాడుశ్రీలంకలో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు ఎల్టిటితో చర్చలు కూడా జరిపారు. కానీ ఓ ఎన్నికల సభలో విద్రోహ శక్తులు, విదేశీ శక్తులు కుట్రపన్ని దారుణంగా చంపేశారు. కానీ ఆయన కొంత కాలమే మన దేశానికి ప్రధానిగా పనిచేసిన వంద సంవత్సరాల అభివృద్ధిని ఆయన చేశారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, ఎన్‌పి వెంకటేష్, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, సిజె బెనహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, బెక్కరి అనిత, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**జడ్చర్ల టౌన్, ఆగష్టు20, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పంటలు బాగా పండాలని, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. జడ్చర్ల ప్రజలందరికీ బోనాల శుభాకాంక్షలు తెలిపారు.

## పిడుగు పడి మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు

**గద్వాల ప్రతినిధి ఆగష్టు 20 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా లో సోమవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షానికి పిడుగులు పడి ముగ్గురు చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా మంజూరు కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అలంపూరు మండలం క్యాతూర్ గ్రామానికి చెందిన వేముల రాజు గట్టు మండలం ఆరగిద్ద గ్రామానికి చెందిన తలారి నల్లారెడ్డిలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కొక్కరికి రూ.6.00 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. అలాగే మల్దకల్ మండలంలో కర్నూలు జిల్లా నందవరము కనకవీడు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి కూడా పిడుగుపాటుకు మరణించినందుకు ఎక్స్‌గ్రేషియా మంజూరు కొరకు ప్రతిపాదనలను కర్నూలు జిల్లా కలెక్టర్‌కు పంపడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## రోడ్డు డైవర్షన్ ద్వారా వరద నీటిని కిందికి మళ్లించాలి

### సాతర్ల బ్రిడ్జిని పరిశీలించిన జిల్లా అదనపు ఇంచార్జి కలెక్టర్



**ఇటిక్యాల ఆగష్టు 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సాతర్ల గ్రామ సమీపంలో గల కాజువే స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మిస్తుండగా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో పక్కన సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయడంతో సోమవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా వాగు ఉధృతంగా ప్రవహించడంతో స్మశాన వాటిక దగ్గరకు భారీగా వరద నీరు చేరడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో మంగళవారం సాయంత్రం జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు సాతర్ల గ్రామ బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా వరద ఉధృతిని పరిశీలించి రోడ్డు డైవర్షన్ నుండి వరద నీరు కిందికి వెళ్లేందుకు దారిని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో ముందస్తుగా గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి పక్కన డైవర్షన్ రోడ్డు ద్వారా వరద నీరు కిందికి వెళ్లేందుకు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు.వీరి వెంట ఎంపీడీవో మహ్మద్ హజార్ మోహియుద్దిన్ ఏపీఎం శివజ్యోతి ఏపీఎం కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**లింగాల,ఆగష్టు 20 ప్రభాతవార్త :** గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి శివశంకర్ అన్నారు. మంగళవవారం ఆరోగ్యశాఖ లింగాల ఆధ్వర్యంలో మండలంలోని ఎర్రపెంట, పద్మనపల్లి, చెన్నంపల్లి గ్రామాలకు వెళ్లి ఇంటింటికి తిరిగి మందులను పిచికారి చేశారు. ఎక్కువగా మారుమూల గ్రామాల్లో జ్వరాలు బాగా వస్తున్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వివిధ ఆసుపత్రుల నుంచి 12మంది హెల్త్ అసిస్టెంట్‌లు వచ్చినట్లు తెలిపారు. గ్రామాల్లో వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయనే ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడానికి ఈ హెల్త్ అసిస్టెంట్లు మూడు రోజులు మాత్రమే ఉంటారని తెలిపారు. గ్రామాల్లో తిరిగి పరిస రాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండడం వల్ల టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వ్యాధులు వస్తాయని వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజశేఖర్, సబ్ యూనిట్ ఆఫీసర్ బిక్కు లాల్, ఎఎన్ఎం యాదబాయి, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నంపల్లిలో పారిశుద్ధ్య పనులు

**లింగాల,ఆగష్టు 20 ప్రభాతవార్త :** గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి రోగాలు రాకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. మంగళవవారం మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో పిచ్చిమొక్కలు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ చంద్రశేఖర్, వైద్యాధికారి శివశంకర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## నిందితులకు ఉరిశిక్ష వేయాలి

**అయిజ ఆగష్టు 20 ప్రభాతవార్త:** కలకత్తా వైద్య పీజీ విద్యార్థి మౌమితను అత్యాచారం చేసి హత్య చేసిన రాక్షసులను వెంటనే ఉరితీయాలని అయిజ అచలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో అచల పక్ష కమిటీ అధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంఘటన జరిగివారం రోజులు అవుతున్నఇంతవరకు బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ గానీ కేంద్ర ప్రభుత్వంగానీ నిందుతులనుగుర్తించకపోవడం శోచనీయమని భారత దేశంలో పోలీసు వ్యవస్థ విచరణ వ్యవస్థ కలిగి ఉన్న ఇప్పటివరకు నింది తులను పట్టుకోలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు ఘాతుకానికి పాల్పడిన నిందితు లను ఎంతటి వారనైనా ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. నిందితులను శిక్షించేదాకా వదిలేది వెంటనే ఆ రాక్షసులు ఎంతటి వారైనా, వెనుక ఎంతటి శక్తులు ఉన్న వదిలిపెట్టకుండా వెంటనే నెలరోజుల లోపు విచారణ చేసి ఉరితీయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అచలపక్ష నాయకులు కోరారు. కార్యక్రమంలో కమిటీప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, టిఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య, డాక్టర్ సాహెర్ మెడికల్ తిరుమల రెడ్డి, టిఆర్ఎస్వి విద్యార్థి విజయభాస్కర్ రెడ్డి, వినోద్ కుమార్, సలీం, బిజెపి నాయకులు భగత్ రెడ్డి, మెట్రో నరసింహులు, స్వామిదాసు, టిడిపి జిల్లా నాయకులు సుధాకర్ గౌడ్, పులికల్ భీమన్న,గాండ్ల శరణప్ప, విద్యార్థి నాయకులు కిరణ్ కుమార్, రైతు సంఘం గోపాల్ ఠాగూర్ కృష్ణ, మధు గౌడ్, మిట్టదొడ్డి నరసింహులు, రాజరత్నం, స్వామి దాసు, తాంద్రపాడు రఘు, ఆచారి బిజెపి మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ, లక్ష్మణ్ గౌడ్, పట్టణ ప్రముఖులు మండల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి













**గద్వాల ప్రతినిధి ఆగష్టు 20 ప్రభాతవార్త:** నూతన కంప్యూటర్ టెక్నాలజీని, పరిశ్రమల్లోకి తీసుకొచ్చి విదేశీ పెట్టుబడులకు నాంది పలికిన మార్గదర్శకుడు, భారత మాజీ ప్రధాని ఖగ స్వర్గీయ రాజీవ్ గాంధీ అని మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గద్వాల పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు ఆయన విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్ మాట్లాడుతూ తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడన్నారు. నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధూసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామి రెడ్డి, డిటిడిసి నర్సింహులు, తుమ్మల నర్సింహులు, కొటేష్ నాయుడు, భాస్కర్ యాదవ్, శ్రీమన్నారాయణ, గోనుపాడు శ్రీనివాస్‌గౌడ్, తిమోతి, టి. శ్రీనివాసులు,నాగులు యాదవ్, కలీం, టీఎన్ జగదీష్, జయకృష్ణ, పెదొడ్డి రామకృష్ణ, ఆనంద్ గౌడ్, రంజిత్,జమ్మిచేడు ఆనంద్,సురేష్, బిల్డర్ రామకృష్ణ,కౌసర్ బేగ్, కృష్ణయ్య గౌడ్, బోరు బండి ఈరన్న, కుమ్మరి నారాయణ, జనార్ధన్, సతీష్, చేపలచిన్న, పరుశ, సత్యం పాల్గొన్నారు.

**కేంద్రంలోని పాతబస్టాండ్‌లో:** గద్వాల జిల్లా కేంద్రం లోని పాతబస్టాండ్ లో భారతరత్న , మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం కృష్ణరెడ్డి మాట్లాడుతూ దేశం ఈ రోజు ప్రపంచంలో 5వ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందంటే దానికి కారణం రాజీవ్ గాంధీ కృషి ఫలితమే అన్నారు. నూతన ఆర్థిక విధానాలు, ప్రపంచ స్థాయి టెక్నాలజీ దేశంలోకి తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారు, అలాగే భారతదేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని గుర్తించి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను ప్రారంభించిన ముందుచూపు కలిగిన నాయకుడని ఈ సందర్భంగా తెలిపారు, రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మనపైన ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు, మురళి,నాగిరెడ్డి, నరహరిశ్రీనివాసులు, రామయ్య శెట్టి, పూడురు కృష్ణ, జమ్మిచెడు సతీష్, గోవిందు,ధర్మ నాయుడు, మోబిన్, అన్వర్, బంగి సుదర్శన్, భగీరథ వంశీ, వంట భాస్కర్, పుట్ట విజయ్,రామాంజనుయులు, రిజ్వాన్, సంఘాల నర్సింలు, గంటా రమేష్, ఫయాజ్, సీతారాములు, శ్రీనివాసులు యాదవ్, ఎండి మోయిన్, చేపల దవులు, మధు, విజయ్, వడ్ల భాస్కర్, మౌల, రాజు, ఉరుకుంద, మోహన్, గోపాల్, గాంధీ, పాష, ప్రవీణ్, ఎండి జాబీర్, రామచందర్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు ఆగష్టు 20 ప్రభాతవార్త:** పెబ్బేరులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతిని వేడుకలు పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ...భారతదేశానికి అతిపిన్న వయసులో ప్రధానిగా సేవలు చేసిన ఘనత తనదని ఓటు హక్కును వయోజనులకు 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత తనది సాంకేతిక రంగంలో పలు విప్లవత్మక మార్పులు తీసుకొచ్చారని ఎన్నో సంస్కరణలకు ఆద్యుడైనా రాజీవ్ గాంధీ ఉగ్రవాదుల చేతిలో మరణించారని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్ అశ్విని సత్యానారాయణ, సీనియర్ నాయకులు రాములు యాదవ్ ,దయాకర్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు రజక నరసింహ,మాజీ సర్పంచ్‌లు రవీందర్ నాయుడు, ఈశ్వరయ్య, మాజీ డైరక్టర్ రాములు ,మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండలం నాయకులు సత్యారెడ్డి, వెంకటయ్య, భగవంతు నాయుడు, కె రాము, బాలగౌడ్, వడ్డే అంజి, మాలిక్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ ఆగష్టు 20 ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ముందు చూపు ద్వారానే భారత దేశంలో ఐటీరంగం అభివృద్ధి చెందగలిగిందని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ ,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా తదితరులు వెల్లడించారు. రాజీవ్ గాంధీ 80వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితమే భారతదేశాన్ని అభివృద్ధి పథకంలో నడిపించేందుకు ఐటి రంగాన్ని దేశానికి పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీని వారు గుర్తు చేశారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం ఇందిరాగాంధీ తర్వాత రాజీవ్ గాంధీ పలు కార్యక్రమాలు చేపట్టినట్లుగా వారు వివరించారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.దేశంకోసంప్రాణలర్పించిన ఘనత రాజీవ్ గాంధీ కుటుంబానికి చెల్లిందని వారు అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎస్.టి.డి.శ్రీనివాసులు, జహంగీర్, వెంకటన్న,గాలిపంపు శ్రీనివాసులు,మని వర్ధన్ రెడ్డి, జుబేర్,కురుమన్న ,బాలస్వామి ,వెంకటేష్, మహమూద్ తదితరులతో పాటుగా పలువురు కాంగ్రెస్‌నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిజినపల్లి,ఆగష్టు 20 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నేతాజీ యువజన సంఘం భవనం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు మలిశెట్టి వెంకటస్వామి రాజీవ్‌గాంధి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సద్భావన యాత్ర మొదలు పెట్టింది రాజీవ్‌గాంధీ అని తెలిపారు. పారిశ్రామిక విధానాన్ని తీసుకొచ్చి కంప్యూటర్‌ను పరిచయం చేశారన్నారు. 18 ఏండ్లకే యువత పాలనలో భాగస్వామ్యం కావాలని 18 ఏళ్లకే యువకులకు ఓటు హక్కును కల్పించారని తెలిపారు. రాజీవ్‌గాంధీ మచ్చలేని ప్రధానిగా పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కత్తే ఈశ్వర్, మాజీ ఉపసర్పంచ్ బాలపీరు,వాల్యానాయక్, అజిత్ ముక్తార్ నసీర్, సూరంపల్లిచెన్నయ్య,భూపాల్,మేకల మాసయ్య , నారాయణగౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఇటిక్యాల ఆగష్టు 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విప్లవానికి నాంది పలికారని టెలికాం రంగంలో కొత్త సంస్కరణలు తెచ్చి భారతదేశాన్ని ముందు వరుసలో నిలిపారని దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప మహా నాయకుడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా కార్యదర్శి మెడికల్ మద్దిలేటి యాదవ్ పోతురాజు సోమనాద్రి భాస్కర్‌రెడ్డి, ఈదన్న నాయుడు, అల్లా బకాష్ రాయుడు తదితరులు ఉన్నారు.

**ఉట్కూర్,ఆగష్టు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక శ్రీకృష్ణనగర్ చౌరస్తా దగ్గర రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విఘ్నేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొక్కు శంకర్, తాడిపత్రి బషీర్, మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ రహమాన్, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అశోక్, ఇబ్రహీం, కుమ్మరి శ్రీనివాస్, అజీమ్, జమీర్, ఖాజామైనొద్దిన్ పాల్గొన్నారు.

**కొత్తకోట ఆగషు 20 ప్రభాతవార్త:** భారత ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కొత్తకోటలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేఆనికి 7వ ప్రధానమంత్రి 1984 నుండి 1989 వరకు దేశానికి సేవందించారని గుర్తు చేశాయి. అతి పిన్న వయసులోనే ప్రధానిగా చేసిన ఘనత రాజీవ్ గాంధీ అని టెలికమ్యూనికేషన్స్‌లో విప్లవాత్మకమైన మార్పులు తచ్చారని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ఐటీ రంగంలో ఎంతో చెందిందని, ఈరోజు ఐటీ రంగం అభివృద్ధి చెందడానికి కారణం రాజీవ్ గాంధీ అని అన్నారు. అదేవిధంగా నవోదయ పాఠశాలలు స్థాపించి విద్యలో ఒక గొప్ప మార్పుకు కారణమైన వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఐఎన్టియుసి, ఎన్ఎస్‌యుఐ తదితరులు పాల్గొన్నారు.

**గోపాల్‌పేట ఆగష్టు20 ప్రభాతవార్త :** గోపాల్‌పేట మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర ఉమ్మడి గోపాల్ పేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందా సత్యశీలా రెడ్డి, మండల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 వ జయంతిని వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు, సెల్ ఫోన్‌లు, టెలికాం, ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథకంలో నడిపించిన నేత, దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు.ఈ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, టౌన్‌అధ్యక్షుడు శివన్నఉపాధ్యక్షుడు యం.నాగ శేషు,కేతపల్లి వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ జిల్లా చైర్మన్ కొంకి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్,మండల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, తెలుగు బాలయ్య, కొంకలి వెంకటేష్,ఉప్పరి యాదగిరి, శ్రీశైలం, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ, ఆగష్టు20 ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి భారత రత్న దివంగత రాజీవ్‌గాంధీ ముందు చూపుతోనే శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్‌గాంధీకి దక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, రషీద్, పుల్లయ్య, హామీద్, ఎర్ర శ్రీను ముదిరాజ్, రమేష్, మల్లేష్, స్వామి, కిష్టాలు, కొండయ్య తదితరులు ఉన్నారు.

**మక్తల్,ఆగష్టు 20 ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆధునిక టెక్నాలజీని దేశానికి పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గణేష్‌కుమార్, రవికుమార్, వెంకటేష్, గోవర్ధన్, శంషుద్దిన్ పాల్గొన్నారు.





రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం





రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### ◆ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : జిల్లా వైద్యాధికారి పద్మ



**చిన్నచింతకుంట,ఆగష్టు 20 ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి పద్మ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మందులకు సంబంధించిన రికార్డులతో పాటు పలు రికార్డులను ఆమె పరిశీలించారు. ఆయా వార్డులలో తిరుగుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి రాహుల్‌కు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఆయా గ్రామాల్లోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం పిహెచ్‌సి వైద్యాధికారి సంతృప్తికరంగా విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూస్తున్నామని ఆమె తెలిపారు. వైద్య సిబ్బంది తదితరులు ఆమె వెంట ఉన్నారు.

## అధికారం దక్కకపోవడం వల్లే కేటీఆర్‌వి అహంకారపు మాటలు

### - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి

**కల్వకుర్తి, ఆగష్టు 20 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అధికారం కోల్పోయిన అసహనంతో అహంకారంతో మాటాడుతూ ప్రజలను పక్కదారి మళ్లించాలని చూస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కేటీఆర్‌ను, ఆ పార్టీని, ఆయన కుటుంబాన్ని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, భవిష్యత్తులో ఇక తెలంగాణలో బీఆర్ఎస్ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి ఉన్న రాజీవ్‌గాంధీ పేరును తొలగిస్తాము, రాజీవ్ విగ్రహాన్ని సచివాలయం నుంచి తొలగిస్తాము అనే మాటలు కేటీఆర్ అహంకరానికి నిదర్శనమన్నారు. 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి తెలంగాణ విగ్రహం పెట్టలేదని, అధికారం కోల్పోయిన తర్వాత విగ్రహాల మీద ప్రేమ పుట్టడం వెనుక అంతర్యమేమిటని, రోజు రోజుకు బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ తగ్గిపోతుందని, అది చూసి తట్టుకోలేక భవిష్యత్తు లేదని కార్యకర్తలు, నాయకులు పార్టీలు మారుతుంటే దిక్కు తోచని స్థితిలో ఉన్న కేటీఆర్, ఆయన అనుచరవర్గం రోడ్ల మీదకు వచ్చి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఎవరెన్ని అవాకులు, చెవాకులు పేలిన 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అధికారంలో ఉంటుందన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహాలు, గాంధీ కుటుంబ పేర్లను తొలగిస్తే తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిరగబడుతారన్నారు. కేటీఆర్ ఇకనైన అహంకారపు మాట్లాడటం మానేసి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలనకు మద్దతు తెలుపాలని ఆయన కోరారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల డేటా ఆన్‌లైన్ చేయాలి

### ◆ మహబూబ్‌నగర్ డీఈఓ రవిందర్ ఆదేశం



మాట్లాడుతున్న డీఈఓ రవిందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 20 ప్రభాతవార్త:** యుడైస్ ప్లేస్‌లో స్టూడెంట్స్ డేటా యాస్ ఫర్ అటెండెన్స్ ప్రకారం టీచర్స్ డేటా కూడా ఆన్‌లైన్‌లో ఉండే విధంగా చూసుకోవాలని, అదేవిధంగా ప్రతి పిల్లవాడికి పెన్ నంబర్ తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని డిఇఓ రవిందర్ ఆదేశించారు.మంగళవారం మహబూబ్ నగర్‌లోని మెట్టుగడ్డ వద్ద రాజీవ్ విద్యా మిషన్‌లో ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్ సభాధ్యక్షుడి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ మండల అర్బన్ రూరల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల కరస్పాండెంట్ ప్రైవేట్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్లు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవిందర్, జిల్లా విద్యాశాఖ అధికారి హజరై మాట్లాడుతూ అదేవిధంగా టీచర్లకు కూడా నేషనల్ ఐడి ఉంటుంది వాళ్ల వివరాలు కూడా నమోదు చేయాలని ఆదేశించారు. టీచర్లు, స్టూడెంట్స్ డాటా అంతా కూడా నేటి సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఇన్స్పైర్ అవార్డు విషయంలో యుపి లెవల్, హైస్కూల్ లెవల్‌లో ప్రతి పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు 25వతేదీ లోపల ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలని తెలిపారు. డిసిబికి సంబంధించి ప్రతి పాఠశాల నుండి ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఎగ్జామినేషన్ కోసం డిడి రూపంలో డబ్బులు చెల్లించాలని అది కూడా ఈ నెలలోపే పూర్తి చేయాలని నేడు ప్రతి పాఠశాల నుంచి ఒక సైన్స్ టీచర్‌ను రాజీవ్ విద్యా మిషన్ హాల్‌కి పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జూనియర్ కళాశాల విద్యాశాఖ అధికారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్, డిసిసిబి సెక్రెటరీ వెంకట్‌రాములు, జిల్లా సైన్స్ ఫోరం అధికారి శ్రీనివాసులు ఎఎస్‌ఓ సంపత్, ఎపిఓ అశోక్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు జిల్లా నలుమూలల విస్తృతం చేయాలి

### ◆ నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి



**నారాయణపేట టౌన్,ఆగష్టు20 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ సేవలు పల్లె ప్రాంతాల్లో కూడా క్యాంపులు నిర్వహించి పేద ప్రజలకు సేవలు అందించాలని లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. మంగళ వారం ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిటిజన్ క్లబ్‌లో నిర్వహించిన ఉచిత ఆక్యూప్రెషర్ మ్యాగ్నటిక్ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.అనంతరం కేక్ కట్‌చేసి వైదిక పాఠశాలలో 300ల మంది విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.అదేవిధంగా సాయిఆసుపత్రిలో జనరల్ ఫిజిషియన్ గందెకార్తీక్ 200ల మందికి ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించిమందులు పంపిణీ చేశారు.న్యూట్రిషన్ క్లినికల్ డైట్ పేద విద్యార్థికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్‌గందె అనసూయ,కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి, లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్‌హరినారాయణ్ భట్టడ్,శ్రీనివాస్‌లాహోటీ,సాయినాథ్,రవిగౌడ్, గందె ఉమాకాంత్ పాల్గొన్నారు.